# కీర్తి - అపకీర్తి

ఔరంగజేబు చక్రవర్తి విలువైన పింగాణీ పళ్లెరాలలోగాని విందు లారగించేవాడు కాదు.

పింగాణీ సామగ్రి తయారు చెయ్యడానికి చైనా దేశం ప్రసిద్ధి కెక్కింది. ఆ దేశంనుండి ఢిల్లీకి వచ్చిన వర్తకులందరూ మొదట చక్రవర్తినే దర్శించి తాము తెచ్చిన విలువైన పళ్లెరాలనూ, పాత్రలనూ పాదుషాకు చూపేవారు. ఆయన కొనగా మిగిలినవే ఇతరులకు దక్కేవి. తనకు చూపకుండా అమూల్యమైన వస్తువు దేనినైనా ఒక వర్తకుడు ఎవడికైనా విక్రయించాడని తెలిస్తే పాదుషా ఆ వర్తకుణ్ణి కఠినంగా శిక్షించేవాడు!

చక్రవర్తి చైనా వర్తకులవద్ద నుండి అప్పుడప్పుడు కొన్న పింగాణీ పాత్రల విలువ ఇరవైయైదు లక్షల రూపాయలని అంచనావేయబడింది. ఆయన రోజూ పండ్లరసాన్ని గ్రోలే కప్పు ఒక్కటే ఇరవైవేల రూపాయలట! ఆ కప్పు పైభాగంలో చుట్టూ ఇస్లాం మత ప్రవక్తయైన మహమ్మదువారి జీవితకథ మనోహరమైన బొమ్మలలో చిత్రింపబడినదట! దాన్ని చూసీ చూడటంతోనే చక్రవర్తి మోజుపడి వర్తకుడు చెప్పిన ఇరవైవేల ధరా చెల్లించి కొనేశాడు.

ఏరోజు కారోజు పాదుషా గారి భోజన మవడంతోనే ఆ పాత్ర సామగ్రినంతనూ కడిగేసి జాగ్రత్త పెట్టడానికి గొప్ప జీతంమీద ఒక ఉద్యోగస్తుణ్ణి నియమించారు. మామూలునౌకర్లైతే ఆ అమూల్య వస్తువుల విలువను గ్రహించలేక అశ్రద్ధగా కడగడంలో ఏ వస్తువైనా చెయ్యిజారి బీటుపడడంగాని బద్దలైపోవడంగాని జరగవచ్చునని, ఆ గొప్ప జీతగాణ్ణి వేశారు.

ఆ జీతగానిపేరు ఖుస్రూ. ఆతని చేతివేళ్లు బలమైనవి; వణుకు లేనివి. ఏపాత్ర పట్టుకున్నా, పడిపోవడం అనేది ఉండదు. ఆ వేళ్ళు మృదువైనవికూడాను. అందుచేత యెంత సున్నితమైన వస్తువైనాసరే చిటికిపోకుండా ఆతడు తోమి శుభ్రపరచ గలడు.

కాని ఒకనాడు ఒక ప్రమాదం సంభవించింది. అప్పుడు ఔరంగజేబు రాజధానిలో లేడు. దక్షిణ ప్రాంతాన్ని జయించాలన్న కోర్కెతో దండయాత్రకు వెళ్లేడు. ఖుస్రూ, మధ్య మధ్య పాత్రలను తీసి ముఖమల్ గుడ్డతో తుడిచి పెట్టకపోతే మెరుగు పోతుందని తోచి, ఆ పళ్లెరాలనూ పాత్రలనూ ఒక్కొక్కటే తీసి తుడిచి బోర్లించి
పెడుతున్నాడు. పాదు
రసాన్ని సేవించే పాత్రను
త్తగా పట్టుకు తియ్యబో
ఎక్కడనుంచి వచ్చిం
పాత్రలో ఎర్రతేలొకటి
ముందే చేరి ఖుస్రూ చూ
వేలును పుటుక్కుమని అం
చింది. ఆతడా పాత్ర
క్కున జారవిడిచాడు. ఆ
రాతి నేలపైన ఆ విలువై
పడీ పడటంతో ముక్క
పోయింది!

ఖుస్రూ గుండె గతుక్కు
ఔరంగజేబు చక్రవర్తి దక్షి
న్నుంచి తిరిగి రావడంతో
సమయంలో 'ఆ కప్పు ఏది
అడుగుతాడు! బద్దలై పో
తెలవడంతోనే ఉరిశిక్ష విధి

ఖుస్రూ తనకు రానున్న
దనుగూర్చి బంధుమిత్రులతో
కుని ఏడ్చాడు. వాళ్ళు 'ఏది
లాభం? అలాంటి కప్పును
దాన్ని చైనానుంచి
వెంటనే. పాతకప్పు బద్ద
సంగతే తెలియనివ్వకు' అని
చెప్పేరు.

ఖుస్రూ తాతలు సంపా
ఆస్తినీ, భార్య మెడలో పు

పాలంకి వెంకటరామచంద్రమూర్తి

# ★ కీర్తి - అపకీర్తి ★

లనూ ఐనకాడికి అమ్మేసి, తన సంపాదనలో నిలవేసుకున్న డబ్బుతో సహా మూటగట్టి ఒక వర్తకుడి చేతికందించాడు. 'బాబూ నువ్వు వెంటనే చైనా దేశానికి వెళ్లు. ఇలాంటి కప్పనే కొనుక్కురా' అని పంపేడు.

చక్రవర్తికి దండయాత్రలో విజయం చేకూరలేదు. ఆయన అనుకున్నదానికన్న ముందుగానే రాజధానికి చేరుకున్నాడు. చాలా చిరాకుగానూ కోపంగానూ ఉన్నాడు. మొదటినాడు భోజనం చేసేటప్పుడే కప్పు బద్దలైపోయిందన్న సంగతి తెలిసి ఉగ్రుడై పోయాడు! కాని కొత్తకప్పు చైనా నుండి రాబోతోందని తెలిసి కొంత శాంతించాడు. ఐతేం, ఖుస్రూను మాత్రం వదలలేదు. ఉద్యోగం తీసేసి చెఱలో పెట్టించాడు.

ఖుస్రూ పంపిన వర్తకుడు చైనా నుండి తిరిగిరాలేదు. ఆ కాలంలో ఇండియానుండి చైనా వెళ్లాలంటే నేలమార్గాన్ని మధ్య ఆసియా ద్వారా వెళ్లేవారు. దారిలో బందిపోట్లు ఎక్కువగా ఉండేవి. ఆ వర్తకుణ్ణే పరివారాన్ని దారిలో ఎవరో దోచుకుని చంపేసి ఉండాలి.

ఖుస్రూ పెట్టిన గడువు దాటిపోవడంతోనే చక్రవర్తి ఆతణ్ణి రప్పించి, 'నీవు వెంటనే చైనా వెళ్ళి ఆ కప్పును తేవాలి! లేదన్నావా ఉరి కంబం ఎక్కవలసుంటుంది!' అన్నాడు.

ఖుస్రూ చేసేదిలేక బయద్దేరేడు. చక్రవర్తి అతనితో, ఊరు దాటడంతోనే ప్రాణాలు దక్కించుకోడానికి పారిపోదామనుకుంటావేమో జాగ్రత్త! నువ్వు తిరిగి వచ్చేదాకా ఇక్కడ నీ భార్యా బిడ్డలూ ఖైదులో ఉంటారు!' అన్నాడు.

ఖుస్రూ, 'అయ్యో, ఈఉద్యోగం వచ్చిననాడు పెద్దజీతమని మురిసిపోయానేకాని పులినోట్లో తల దూర్చుకున్నానన్న సంగతి తెలుసుకోలేకపోయాను!' అని లోలోపల కుమిలిపోతూ ప్రయాణం కట్టేడు.

ఈ వృత్తాంతం దేశమంతటా పాకింది. దేశంలోనేకాదు చుట్టుప్రక్కల దేశాలకుకూడా తెలిసింది ఆ కాలంలో పారసీక దేశాన్ని అబ్బుల్‌షా చక్రవర్తి పాలిస్తున్నాడు. ఆయన నిండుకొలువు తీరివుండగా ఇండియానుండి వచ్చిన చారులు, 'విశేషాలేమిటి?' అని ఆయన అడగ్గానే ఖుస్రూ విషాద గాథను తెలియచేశారు.

అబ్బుల్‌షా సంగతంతా విని ఔరంగజేబు క్రౌర్యానికి ముక్కుపై వేలు పెట్టుకున్నాడు. పక్కనున్న వజీరుతో, 'మా భోజనశాలలో అటువంటి పాత్ర ఏదైనా ఉందేమో చూడండి. ఉంటే దాన్ని అంచెల మీద గుఱ్ఱపు రౌతులను పంపి ఆ ఖుస్రూకు అందజెయ్యండి' అన్నాడు.

వజీరు పాదుషా అంతఃపురంలో ఉన్న అమూల్యమైన పింగాణీ సామగ్రినంతా పరిశీలించిచూశాడు. మహమ్మదు ప్రవక్త జీవిత గాథ చిత్రింపబడ్డ కప్పు ఒకటి అందులో కూడా కనపడింది. 'అల్లా దయగలవాడు! ఆ ఖుస్రూ ప్రాణాన్ని కాపాడేడు!' అనుకుంటూ వజీరు ఆ పాత్రను చక్కగా బంగీ కట్టించి చురుకైన దళాధిపతి నొకణ్ణి రప్పించి వప్పగించాడు, 'పదిమంది రౌతులను వెంటబెట్టుకు వెళ్ళు. వాయువేగాన్ని వెళ్లే గుఱ్ఱాలను తీసుకుపో. చైనాకుపోయే రహదారిని వెళ్లి ఆ ఖుస్రూను కలుసుకుని ఈ పాత్రను అందజెయ్యి' అన్నాడు.

ఆ దళాధిపతి ఒక్క నిముషం కూడా ఆలస్యం చెయ్యకుండా తన పరివారంతో చైనా రహదారిని పడి దౌడుతీశాడు. కాని లాభం లేకపోయింది! వాళ్లు చేరక పూర్వమే ఖుస్రూ ప్రయాణంలో జబ్బుపడ్డాడు. మనోవ్యాధికి ఆ వ్యాధి తోడై ఆ నిర్భాగ్యుడు మార్గమధ్యంలోనే దిక్కుమాలినచావు చనిపోయాడు.

పానపాత్రను బద్దలు గొట్టేడన్న నేరంమీద ఖుస్రూ జీవితాన్ని నాశనంజేసిన ఔరంగజేబూ, ఆ జీవితాన్ని రక్షించాలన్న సానుభూతితో అటువంటి విలువైన పాత్రనే ఉచితంగా ఇచ్చిపంపిన అబ్బుల్‌షా చక్రవర్తికూడా ఎప్పుడో మరణించి మట్టిలో కలిసిపోయారు. కాని అబ్బుల్‌షా కీర్తీ, ఔరంగజేబు యొక్క అపకీర్తిమాత్రం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయాయి.

★